- అమెరికాలో తెలుగు యువకుడు మృతి
- గిరిజనులకు డీఎన్‌ఏ టెస్టు: రాజస్థాన్ మంత్రి
- నకిలీ నోట్ల ముద్రణలో మావోయిస్టులు!
- భారత విద్యార్థులకు 'కెనడా పాలసీ' ముప్పు!
- అమెరికాలో బర్డ్‌ఫ్లూ విజృంభణ

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 24.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 19 ‖ వెల (Price) రూ.6.50



తదియ | సోమవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ రాత్రి 1-23 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ పగలు 3-54 వరకు. వర్జ్యం: రాత్రి 7-41 నుంచి రాత్రి 9-12 వరకు. రాహుకాలం: ఉదయం 7-23 నుంచి ఉదయం 9-01 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-37 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-22 నుంచి సాయంత్రం 4-14 వరకు. అమృతకాలం: ఉదయం 9-48 నుంచి ఉదయం 11-19 వరకు, పునర్ అమృతకాలం తెల్లవారుజామున 4-43 నుంచి మర్నాడు ఉదయం 6-14 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## రేవంత్ సిఫారసులకు ఢిల్లీలో బ్రేక్!

### నామినేటెడ్ పోస్టులపై అధిష్ఠానం చెక్!



- రాష్ట్ర ఇన్‌చార్జితో కలిసి నామినేటెడ్ జాబితా రూపొందించాలని ఆదేశాలు
- పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసి 3 వారాలైనా వెలువడని ఉత్తర్వులు
- ఇప్పటికే రేవంత్‌పై మంత్రుల కుతకుత
- అధినాయకత్వంతో టచ్‌లో పలువురు
- క్యాబినెట్ విస్తరణ, పీసీసీ చీఫ్ ఎంపికలో అధిష్ఠానం మార్క్ కనిపిస్తుందా?
- కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ): పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిఫారసులకు కాంగ్రెస్ అధిష్ఠానం బ్రేక్ వేస్తున్నదా? ఆయన వ్యవహారశైలిని నిశితంగా పరిశీలిస్తున్నదా? ఆయన ఆధిపత్యానికి చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తున్నదా? ఈ పరిణామాలతో ఆయనలో అభద్రతాభావం పెరిగిపోయిందా? పార్టీపై, ప్రభుత్వంపై మొన్నటి దాకా ఆయనకున్న పట్టుసడలిపోతున్నదా? అంటే, అవుననే అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాలు ముఖ్యంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి మార్పు తదితర అంశాలను గమనిస్తే, సీఎం రేవంత్‌రెడ్డికి అధిష్ఠానం చెక్ పెడుతున్నదేమోనన్న అభిప్రాయాన్ని పార్టీ వర్గాలు వ్యక్తంచేస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై ఇప్పటికే అసంతృప్తి వ్యక్తంచేసిన అధిష్ఠానం.. ముఖ్యమంత్రి, మంత్రులు 'నువ్వా-నేనా?' అనే తరహాలో వ్యవహరిస్తుండటాన్నీ సీరియస్‌గా తీసుకుంటున్నట్టు సమాచారం. పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల 5వ పేజీలో

### నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్

మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీపై అధిష్ఠానంతో చర్చలు 5

- ఆశలు చిగురించేనా?



నారాయణపేట జిల్లా మరికల్ మండలం ఎలిగండ్లలో పత్తి పంటకు బిందెలతో నీటిని పోస్తున్న రైతన్నలు. వానలు ముందే మురిపించడంతో విత్తనాలు వేసిన రైతులు ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో ఇలా బిందెలతో విత్తనాలను తడుపుతూ కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## పల్లెల్లో బిందె సేద్యం!

### వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు.. చినుకు లేక ముందుకు సాగని సాగు

### 16 జిల్లాల్లో లోటు వర్షపాతం.. వర్షాధార పంటల సాగుపై తీవ్ర ప్రభావం

- జూన్‌లో కురవాల్సిన వాన మే నెలలోనే
- ఆశించిన వర్షాలు లేక అన్నదాతల్లో ఆందోళన

*వర్షాల కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్న రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. జూన్ నెల గడుస్తున్నా ఇప్పటి వరకు సాగుకు అనుకూలమైన భారీ వర్షాలు పడకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నది.*

*రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 16జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ సంస్థ వెల్లడించింది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో సాగు పనులు ముందుకు సాగడం లేదు. ఈసారి ముందే మురిపించిన వానలు ఆ తర్వాత మాయమై అన్నదాతను కలవర పెడుతున్నది.*

హైదరాబాద్, జూన్ 23(నమస్తే తెలంగాణ): మే నెలలో కురిసిన వర్షాలకు కొంతమంది రైతులు విత్తనాలు వేశారు. ఇప్పుడు వర్షాలు ముఖం చాటేయడంతో ఆ విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సీజన్‌లో నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలోనే రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు సంబురపడ్డారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురుస్తాయని మురిసిపోయారు. కానీ ఆ మురిపెం ఆవిరైంది. జూన్ మొదట్లో వర్షాలు కురిసి తర్వాత పత్తా లేకుండాపోయాయి. ఇప్పటి వరకు 16 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ సంస్థ వెల్లడించింది. వ్యవసాయం, అడవుల విస్తీర్ణం అధికంగా ఉండే జిల్లాల్లోనూ లోటు వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నది. ఆదిలాబాద్, కొత్తగూడెం, భూపాలపల్లి, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, 2వ పేజీలో

## రమణ్‌సింగ్‌కూ నోటీసులివ్వాలి

- కేంద్ర మంత్రులు, అధికారుల వివరణ తీసుకోవాలి
- రూ.6వేల కోట్ల నష్టమని పత్రికలు ఎట్ల రాసినయ్?
- వాటిని కూడా విచారణకు పిలిస్తేనే సమగ్రంగా ఉంటది
- కమిషన్ ఏర్పాటును బీఆర్‌ఎస్ పార్టీ స్వాగతించింది
- విద్యుత్తు వ్యవహారంలో నిజానిజాలు తేలాల్సిందే
- జస్టిస్ నర్సింహారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సూచన
- కమిషన్‌కు అన్ని విషయాలు వెల్లడిస్తానని స్పష్టీకరణ

*విద్యుత్తు కొనుగోలు, ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నది. గత ప్రభుత్వాన్ని తప్పు పట్టడమే పనిగా పెట్టుకున్నది. ప్రజలకు నిజాలేంటో తెలియాలన్న ఉద్దేశంతోనే అసెంబ్లీ సాక్షిగా విచారణకు డిమాండ్ చేశాం. మేం తప్పు చేసి ఉంటే విచారణ ఎందుకు కోరుతం.*

***-మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి***



హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల వ్యవహారంలో నిజానిజాలు నిగ్గుతేలాలంటే జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్ అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టాలని, ఈ క్రమంలో నాటి ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్‌కు నోటీసులిచ్చి విచారణకు పిలవాలని విద్యుత్తుశాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. విద్యుత్తు కొనుగోలు, ఒప్పందాల్లో ప్రత్యేకించి సబ్ క్రిటికల్, సూపర్ క్రిటికల్ అంశాలపై వాస్తవాలు తేలాలంటే కేంద్ర ప్రభుత్వ అధికారులు, నాటి కేంద్ర మంత్రుల నుంచి కూడా సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరం ఉన్నదనే 3వ పేజీలో

### జగదీశ్‌రెడ్డికి విచారణ కమిషన్ నోటీసు

వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని సూచన 3

లోక్‌సభ సమావేశాలు

### నేటి నుంచే

తొలి రెండు రోజులు ఎంపీల ప్రమాణ స్వీకారం

26న కొత్త స్పీకర్ ఎన్నిక

27న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం 8



10

కేజీబీవీలో విద్యార్థిని

### ఆత్మహత్య

జనగామ జిల్లాలో విషాదం

### 200 ఎకరాల్లో ఏఐ సిటీ

ఔటర్ పక్కన భూముల గుర్తింపు

గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు ముందే శంకుస్థాపనకు ప్రణాళికలు 12

### అన్ని ఫోన్లకు ఒకే చార్జర్

కేంద్రం కొత్త నిబంధన 8

వచ్చే ఏడాది నుంచి అమలు



సీఎం రేవంత్‌రెడ్డితో ఆదివారం ఉపాధ్యాయ సంఘాల నేతలు భేటీ అయ్యారు. పీఆర్సీ, పెండింగ్ డీఏలను విడుదల చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పదోన్నతులు కల్పించడంపై సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పోస్టింగ్స్ ఇస్తారా.. ఇవ్వరా?

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సొసైటీలకు ఇచ్చిన వివిధ క్యాడర్ పోస్టుల జాబితాల్లో పలువురు అనర్హులు
- ఫిమేల్ అభ్యర్థుల స్థానంలో మేల్ అభ్యర్థుల ఎంపిక
- అనర్హులకు లైబ్రేరియన్ పోస్టుల కేటాయింపుపై ఆగ్రహం
- సొసైటీలకు కేటాయించి చేతులు దులుపుకొన్న ట్రిబ్
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలని డిమాండ్

హైదరాబాద్, జూన్23 (నమస్తే తెలంగాణ): గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు బీసీ, ఎస్సీతోపాటు ఆయా సొసైటీలు కసరత్తును ముమ్మరం చేశాయి. జూలై వారాంతంలోపు పోస్టింగ్స్ అందజేస్తామని షెడ్యూల్ కూడా ప్రకటించాయి. సోమవారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నాయి. ట్రిబ్ ప్రకటించిన మెరిట్ జాబితాలో వివిధ క్యాడర్ పోస్టులకు సంబంధించి కొంతమంది అనర్హులున్నారని ఇప్పటికే 5వ పేజీలో

### నేటి నుంచి జూనియర్ డాక్టర్ల

## నిరవధిక సమ్మె

- ఈ నెల 19నే ప్రభుత్వానికి సమ్మె నోటీసు
- నాలుగు రోజులుగా వరుసగా నిరసనలు
- అయినా పట్టించుకోని ఆరోగ్యశాఖ మంత్రి
- హామీలిచ్చి అమలు చేయని ప్రభుత్వం

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొననున్నారు. ఈ మేరకు తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీ-జూడా) ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధులను బహిష్కరిస్తున్నట్టు పేర్కొన్నది. దాదాపు 4 వేల మంది సమ్మెలో పాల్గొంటారని చెప్తున్నారు. ఈ నిర్ణయంతో ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు వంటివాటికి అంతరాయం కలగనున్నది. తమ సమస్యలను పరిష్కరించడాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవటం వల్లే నిరవధిక సమ్మె నిర్ణయాన్ని తీసుకున్నట్టు వారు పేర్కొన్నారు. వాస్తవానికి జూనియర్ డాక్టర్లు గత డిసెంబర్ నుంచే ప్రభుత్వానికి తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. సమ్మె నోటీసులు ఇస్తున్నారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉన్నతాధికారుల హామీలు నమ్మి సమ్మెను విరమిస్తున్నారు. గత నెల 20న కూడా ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. 21న ఉన్నతాధికారులు 7వ పేజీలో






## రగులుతున్న నిరుద్యోగులు

**నేటి నుంచి ఓయూలో నిరాహార దీక్ష**

- హామీలు మరిచిన కాంగ్రెస్‌పై నిప్పులు
- డిమాండ్ల సాధనకు పిడికిలెత్తి పోరుబాట
- మద్దతు పలికిన బీసీ నేత ఆర్ కృష్ణయ్య
- ఇప్పటికే ఇందిరాపార్కు వద్ద మహాధర్నా, టీజీపీఎస్సీ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తం

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగాల కోసం నిరుద్యోగులు రగిలిపోతున్నారు. ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. అధికారంలోకి వస్తే గ్రూప్స్ పోస్టులు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన సీఎం రేవంత్ వైఖరిపై మండిపడుతున్నారు. గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ అసలురంగు బయటపడిందని, నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసిందని 10వ పేజీలో

## బీసీలకు మొండి 'చెయ్యే'!

### 43% రిజర్వేషన్లు కష్టమే.. బీసీ డిక్లరేషన్‌కు బ్రేక్ పడినట్టేనా?

- సాధ్యంకాదని చెప్పిన బీసీ కమిషన్?
- స్థానిక ఎన్నికలపై సందిగ్ధంలో సర్కార్
- కోటాపై లక్ష్మణ రేఖలా సుప్రీంకోర్టు తీర్పు
- ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ
- దాటవేత ధోరణిలోనే రేవంత్ ప్రభుత్వం?



*మేము అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతాం.. స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న 23శాతాన్ని 42శాతం చేస్తాం.*

*-2023, నవంబర్ 10న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సందర్భంగా టీపీసీసీ చీఫ్ హోదాలో రేవంత్‌రెడ్డి*

*సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి మొత్తంగా 50 శాతానికి మించరాదు. అందులోనూ 243 డీ అధికరణం ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీల జనాభా మేరకు ముందుగా వాళ్లకే రిజర్వేషన్ కల్పించాలి. ఆ తర్వాతే బీసీలకు కేటాయించాలి. ఈ క్రమంలో రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా సాధ్యం?*

*-రాష్ట్ర ప్రభుత్వానికి అనధికారికంగా తేల్చిచెప్పిన బీసీ కమిషన్!*

కరీంనగర్, జూన్ 23 (నమస్తే తెలంగాణ) : 'కాంగ్రెస్ ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌కు బ్రేకులు పడనున్నాయా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 23 నుంచి 42 శాతానికి పెంచుతామన్న హామీకి మంగళం పాడబోతున్నదా? ఆచరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బీసీల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆలోచిస్తున్నదా? చేసేదిలేక పంచాయతీ ఎన్నికలను మరి కొంతకాలం వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నదా? ఎంపీ ఎన్నికల సందర్భంగా జూన్‌లోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు అందుకే ఆచరణలో పెట్టడం లేదా? స్థానిక సంస్థల ఎన్నికలపై 'ముందుకెళ్తే నుయ్యి.. వెనక్కెళ్తే గొయ్యి' అన్న సంకట స్థితిని కాంగ్రెస్ సర్కారు ఎదుర్కొంటున్నదా?' అంటే 'అవును' అన్న సమాధానమే వస్తున్నది. లోకల్‌బాడీ ఎన్నికల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, వివిధ రాష్ట్రాల్లో 2వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 69

| | |
|---|---|
| Ex Farm Live Bird kg 119 | Dressed with Skin kg 204 |
| Retail Live Bird kg 141 | Skin Less kg 233 |

Conditions Apply.

Issued in the interest of consumers




## నీట్ అక్రమాలపై సీబీఐ

- ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ
- బీహార్, గుజరాత్‌కు సీబీఐ దర్యాప్తు బృందాలు
- మహారాష్ట్రకూ పాకిన నీట్ అక్రమాల లింకులు?
- ఇద్దరు టీచర్లను విచారించిన మహారాష్ట్ర ఏటీఎస్
- డిజిటల్ లాక్‌ల వైఫల్యం వల్ల పరీక్ష ఆలస్యం
- గుర్తించిన బీహార్ ఆర్థిక నేరాల విచారణ విభాగం
- నీట్-యూజీకి రెండోసారి హాజరైంది 52 శాతమే
- మరో 47 మంది విద్యార్థులు డీబార్ 8

### బీహార్‌లో సీబీఐ అధికారులపై దాడి!

## నేడు దివ్యాంగ అభ్యర్థుల రిజల్ట్

### ఎట్టకేలకు తేదీ ప్రకటించిన ట్రిబ్

- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన
- హర్షం వ్యక్తంచేసిన పీడబ్ల్యూడీ అభ్యర్థులు

నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ): ఎట్టకేలకు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) స్పందించింది. గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో ఉత్తీర్ణత సాధించిన దివ్యాంగ అభ్యర్థుల మెరిట్ జాబితాను నేటి (సోమవారం)సాయంత్రం ప్రకటిస్తామని వెల్లడించింది. ట్రిబ్ చైర్మన్ అయేషా మస్రత్‌ఖానం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకుల పోస్టులు అన్ని క్యాటగిరీలకు సంబంధించి తుది జాబితాను ట్రిబ్ ఇప్పటికే విడుదల చేయగా, దివ్యాంగుల అభ్యర్థుల తుది జాబితాను నాలుగు నెలలుగా పెండింగ్‌లోనే పెట్టింది. మరోవైపు ఇప్పటికే 2వ పేజీలో